షటిల్ బ్యాడ్మింటన్‌కు పెరుగుతున్న ఆదరణ

- కోవిడ్ అనంతరం ఫిట్‌నెస్‌పై క్రేజ్
- మరిన్ని షటిల్ కోర్టులు కావాలంటున్న స్థానికులు

అల్లాపూర్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): 'సౌండ్ మైండ్ ఇన్ ఎ సౌండ్ బాడీ' అన్నారు మేధావులు. కోవిడ్ తదనంతర పరిస్థితుల్లో ప్రజలకు ఆరోగ్యం పట్ల ఆసక్తి పెరిగింది. సుదీర్ఘ లాక్‌డౌన్, వర్క్‌ఫ్రం హోం పరిస్థితుల్లో శారీరక చురుకుదనం తగ్గడంతో పలు ఆరోగ్య సమస్యలు కలిగాయి. ఇప్పుడు మళ్లీ నగర ప్రజలు క్రీడలు, వ్యాయామాల వైపు మొగ్గు చూపుతున్నారు. విధులు, ఉద్యోగ వ్యాపారాల్లో ఎంత బిజీగా ఉన్నా సరే.. క్రీడలు, వ్యాయామానికి కొంత సమయం కేటాయిస్తున్నారు. క్రికెట్ కంటే ఎక్కువగా షటిల్ బ్యాడ్మింటన్‌పై నగర ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. జనాభాకు అనుగుణంగా మరిన్నీ షటిల్ కోర్టులు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఫిట్‌నెస్ కోసం షటిల్...

హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని కూకట్‌పల్లి, అల్లాపూర్, గాయత్రినగర్‌లోని ఇండోర్ స్టేడియంలో సాయంత్రం సమయాల్లో యువకులు, మహిళలు, మధ్య వయసు వారు షటిల్ ఆడుతున్న దృశ్యాలు సర్వసాధారణమయ్యాయి. ఓ వైపు యువకులు టీములుగా ఏర్పడి క్రికెట్ ఆడుతుంటే.. మహిళలు, మధ్య వయస్సు వారు షటిల్ బ్యాడ్మింటన్ వైపు మొగ్గు చూపుతున్నారు. ఇది శరీరానికి పూర్తి వ్యాయామాన్ని కలిగించడంతో పాటు మానసికోల్లాసాన్ని కలిగిస్తోంది. అల్లాపూర్ డివిజన్‌లో గాయత్రినగర్‌లో ఒక్క షటిల్ కోర్టు, రాధాకృష్ణ సొసైటీలో మరో కోర్టు ఉంది. సుమారు లక్ష జనాభా కల్గిన అల్లాపూర్, పరిసర ప్రాంతానికి రెండు షటిల్ కోర్టులు సరిపోవని, మరిన్ని ఇండోర్ షటిల్ కోర్టులను అందుబాటులోకి తేవాలని ఔత్సాహిక క్రీడాకారులు కోరుతున్నారు.

అందుబాటులో ఫస్ట్ ఎయిడ్ కిట్..

ఆటలన్నప్పుడు గాయాలు సహజం. క్రీడాకారులకు గాయమైనప్పుడు ప్రథమ చికిత్స చేసుకునేందుకు వీలుగా గాయత్రినగర్‌లోని ఇండోర్ షటిల్ కోర్టులో ఫస్ట్ ఎయిడ్ కిట్‌ను అందుబాటులో ఉంచారు. దీనిపై క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



గాయత్రినగర్ ఇండోర్ స్టేడియంలో షటిల్ ఆడుతున్న క్రీడాకారులు

ఆటలతో మానసికోల్లాసం

షటిల్ ఇప్పుడు నిత్య కృత్యంగా మారింది. క్రీడాసక్తి కల్గి ఉన్న వారమంతా ఒక సర్కిల్‌గా తయారయ్యాం. కేవలం మానసిక ఉత్తేజానికి ఆడేవారు కొందరు ఉండగా.. క్రీడలపై ఆసక్తి కలిగిన యువకులు కూడా సంఘంలో ఉన్నారు. టోర్నమెంట్లు జరిగినప్పుడు వారు అందులో పాల్గొంటున్నారు. వారిని సంఘం తరపున ప్రోత్సహిస్తున్నాం.

- శ్రీనివాస్ రెడ్డి, గాయత్రినగర్ సంక్షేమ సంఘం సభ్యుడు

పదేళ్లుగా షటిల్ ఆడుతున్నా



నేను 2016లో షటిల్ ఆడటం ప్రారంభించాను. పదేళ్లుగా గాయత్రి నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో రోజూ ప్రాక్టీస్ చేస్తున్నాను. రోజంతా ఆఫీసులో ఎంత బిజీగా ఉన్నా, ఉదయం మాత్రం షటిల్ ఆడటం మానను.

- విజయ్ సాహూ, క్రీడాకారుడు, గాయత్రినగర్



ఓ వైపు వాకింగ్ చేస్తుండగానే మరో పక్క క్రికెట్ ఆడుతున్న యువకులు(ఫైల్)

పార్కులో క్రికెట్ నిషేధం

- గాయత్రినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణారావు

అల్లాపూర్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): రాక్ గార్డెన్ పార్కులో క్రికెట్ ఆడడం నిషేధమని గాయత్రినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణారావు తెలిపారు. 'రాక్ గార్డెన్ పార్కులో వాకర్స్‌కు సమస్యలు' శీర్షికతో శనివారం ప్రచురితమైన ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన వచ్చింది. పార్కులో మహిళలు, సీనియర్ సిటిజన్స్, వయోజనులు వ్యాయామం చేస్తుంటారు. అలాంటి వారికి ఇబ్బంది కలగకుండా క్రికెట్ వంటి ఆటలను జూన్ 1 నుంచి నిషేధిస్తున్నామని ఆయన తెలిపారు. పార్కు బాధ్యతలను యూబీడీ వారు గాయత్రినగర్ సంక్షేమ సంఘానికి అప్పగించారని గుర్తు చేశారు. పార్కులో వాకింగ్ చేయడానికి ఆటంకం తొలగినందుకు వయోజనులు, మహిళలు, వాకర్స్ హర్షం వ్యక్తం చేస్తున్నారు.



అపార్టుమెంట్ సభ్యులతో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ శ్రీకాంత్

సమస్యలు పరిష్కరించండి

మియాపూర్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): మియాపూర్ డివిజన్‌లోని మందాడి మాగ్నస్ అపార్ట్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అధ్వర్యంలో ఎమ్మెల్యే గాంధీని కలిశారు. ఈ సందర్భంగా తమ సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. స్పందించిన ఎమ్మెల్యే ఎలాంటి సమస్యలు ఉన్నా కార్పొరేటర్ లేదా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో అసోసియేషన్ అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, కమిటీ సభ్యులు సుధాకర్‌రెడ్డి, వెంకట్, నాగరాజు, దిలీప్‌కుమార్ తదితరులు ఉన్నారు.



ఓపెన్ కరాటే పోటీలను ప్రారంభిస్తున్న బండి రమేశ్

ఆత్మరక్షణకు కరాటే దోహదం

- కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రమేశ్

హైదర్‌నగర్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): ఆత్మరక్షణకు కరాటే దోహదం చేస్తుందని కాంగ్రెస్ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేశ్ అన్నారు. కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో బాకీ ఆధ్వర్యంలో నేషనల్ ఓపెన్ కరాటే టోర్నమెంట్ పోటీలు ఆదివారం ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి బండి రమేశ్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో క్రీడలకు సీఎం రేవంత్‌రెడ్డి అధిక ప్రాధాన్యతనిస్తున్నారని అన్నారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విరివిగా వెచ్చిస్తుందని ఆయన అన్నారు. క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కలుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పుష్పారెడ్డి, వైస్ చైర్మన్ ప్రకాశ్ ముదిరాజ్, రమణ పాల్గొన్నారు.



ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అభిమానులు

ఆదర్శమూర్తి ఎన్టీరామారావు

హైదర్‌నగర్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): పేదలకు అండగా నిలిచిన ఆదర్శమూర్తి సీనియర్ ఎన్టీఆర్ అని, ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అభిమానులు తెలిపారు. నెలలో మొదటి ఆదివారం ఎన్టీఆర్‌కు నివాళి అనే కార్యక్రమం పేరిట జేఎన్‌టీయూ సర్కిల్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని వారు అన్నారు. టీడీపిని స్థాపించి ఎన్టీఆర్ అనేక ప్రజా సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని, ఆయన గురించి ఎంత చెప్పుకున్న తక్కువేనని వారు కొనియాడారు. అనంతరం ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డుకు సినీహీరో, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఎంపిక కావడంపై కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు అట్లూరి దీపక్‌చౌదరి, మార్ని పవన్, గోపి, చౌదరి, కొర్రపాటి కిషోర్, కర్నాటి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

బాలింత మృతికి కలెక్టర్ బాధ్యత వహించాలి

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



హైదర్‌నగర్, అల్లాపూర్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో బాలింత మృతికి కలెక్టర్ బాధ్యత వహించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కేపీహెచ్‌బీ ఫోర్త్‌ఫేజ్‌కు చెందిన అరుణ బాలానగర్ పీహెచ్‌సీలో శనివారం బాబుకు జన్మనిచ్చింది. కాసేపటికే బాలింత, అప్పుడే పుట్టిన బాబు మృతి చెందారు. ఈ సంఘటనపై స్థానిక ఎమ్మెల్యే ఆదివారం స్పందించారు. అధికారులు, వైద్యుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలానగర్ పీహెచ్‌సీలో వైద్యులు, సిబ్బంది కొరత ఉందని, ఆ సమస్యను పరిష్కరించాలని పలుమార్లు కలెక్టర్‌కు చెప్పానని, అయినా నేటికీ కలెక్టర్ స్పందించలేదన్నారు. కలెక్టర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ సంఘటన జరిగిందని అన్నారు. తల్లి, బిడ్డ చావుకు కారణమైన వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి రూ.25లక్షల నష్ట పరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పీహెచ్‌సీ ఎదుట ధర్నా చేస్తామని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఇప్పటికైనా పీహెచ్‌సీ సెంటర్లపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు.

అహల్యాబాయి సేవలు మరువలేనివి

- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

హైదర్‌నగర్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): మహిళలను చైతన్యం చేయడంలో అహల్యాబాయి హోల్కర్ చేసిన సేవలు మరువలేనివని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. అహల్యాబాయి 300వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం బాలానగర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఎంపీ ఈటల రాజేందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. అహల్యాబాయి హోల్కర్ సుపరిపాలనకు, సమాజ సేవకు, ధార్మికతకు ప్రతీక అని కొనియాడారు. మహిళల హక్కుల కోసం అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. హిందువులను జాగృతం చేసిన ఉక్కు మహిళగా ఆయన అభివర్ణించారు. అహల్యాబాయికి ప్రత్యేక చరిత్ర ఉందని, ఆమె చేసిన సేవలను ప్రజలకు వివరించాలని పార్టీ కార్యకర్తలకు ఆయన సూచించారు. హిందూ దేవాలయాల పరిరక్షణ కోసం అహల్యభాయ్ చేసిన కృషిని ఆయన కొనియాడారు. నేటి యువత ఆమె జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి, పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అహల్యాబాయి జయంతి ర్యాలీలో పాల్గొన్న ఎంపీ రాజేందర్

నేడు రైతులకు విత్తనాల పంపిణీ

రాజేంద్రనగర్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో రైతులకు నాణ్యమైన విత్తనాలను సోమవారం మధ్యాహ్నం 2:30 గంటలకు పంపిణీ చేయనున్నట్టు అధికారులు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ శాఖ కమిషనర్, డైరెక్టర్ డాక్టర్ బి.గోపీ, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య హాజరై రైతులకు విత్తనాలు అందజేస్తారని పేర్కొన్నారు.

విత్తన వారోత్సవాల్లో భాగంగా..

ముందుగా ప్రకటించిన మాదిరిగా, విత్తన వారోత్సవాల్లో భాగంగా జూన్ 3వ తేదీ నుంచి వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని వివిధ కేంద్రాల నుంచి రైతులకు వివిధ పంటల విత్తనాలను అందజేయడం జరుగుతోందన్నారు. వరి, కంది, మొక్కజొన్న, పెసర, మినుము, ఆముదం, చిరుధాన్యాల పంటలకు సంబంధించిన సుమారు 8,500 క్వింటాళ్లు సిద్ధంగా ఉన్నాయన్నారు. విత్తన వారోత్సవాల్లో భాగంగా సంబంధిత కేంద్రాల నుంచి జూన్ 3వ తేదీ నుంచి కొనుగోలు చేయవచ్చన్నారు.



విత్తన విక్రయ, పంపిణీ కేంద్రాలు ఇవే..

- రాజేంద్రనగర్ వ్యవసాయ పరిశోధన స్థానంలో వరి, మొక్కజొన్న విత్తనాలు అందుబాటులో ఉంటాయని, వాటి కోసం 9440225385 నెంబర్‌లో సంప్రదించండి.
- రాజేంద్రనగర్‌లోని విత్తన పరిశోధన సాంకేతిక కేంద్రంలో వరి విత్తనం అందుబాటులో ఉంటోందని, 8639975840 నెంబర్‌లో సంప్రదించి విత్తనాలు తీసుకోవచ్చన్నారు.

బుల్లెట్ ప్రూఫ్ వాహనం..

- 1+4 భద్రతా సిబ్బందిని వినియోగించుకోండి
- రాజాసింగ్‌కు లేఖ రాసిన మంగళ్‌హాట్ పోలీసులు

హైదరాబాద్ సిటీ, జూన్ 1(ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని బుల్లెట్‌ప్రూఫ్ వాహనాన్ని వినియోగించాలని, ప్రభుత్వం కల్పించిన 1+4 భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు సిటీ పోలీసులు మరోమారు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళ్‌హాట్ పోలీసులు ఆదివారం లేఖ రాశారు. మే-31న శనివారం సాయంత్రం 5 నుంచి రాత్రి 7 గంటల వరకు మత విద్వేషాలు రెచ్చగొట్టే అవకాశాలు ఉన్న ప్రాంతాలైన తలాబ్‌కట్ట, భవానీనగర్, ఇంజన్‌బౌలి, బాబానగర్, బహదూర్‌పురా, సంతోష్‌నగర్, యాకతుపురా, గోల్కొండ, జిర్రా ప్రాంతాల్లో రాజాసింగ్ ఎలాంటి భద్రతా చర్యలు తీసుకోకుండా పర్యటించారు. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసులు ఇప్పటికే ఆయనకు వస్తున్న బెదిరింపులను, శత్రువులతో ఉన్న ప్రాణహానిని దృష్టిలో పెట్టుకుని రక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా మరోసారి విజ్ఞప్తి చేస్తూ లేఖ రాశారు.



శిక్షణ పొందిన విద్యార్థులతో కార్పొరేటర్ సతీశ్‌గౌడ్

ముగిసిన ఉచిత కరాటే శిక్షణ

హైదర్‌నగర్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ భగత్‌సింగ్ పార్కులో 45 రోజుల పాటు ఉచితంగా నిర్వహించిన కరాటే శిక్షణ కార్యక్రమం ఆదివారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ హాజరై పిల్లల కరాటే విన్యాసాలను తిలకించారు. అనంతరం వారికి మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. ఉచిత కరాటే శిక్షణ అందించిన నిర్వాహకులను కార్పొరేటర్ అభినందించారు. కార్యక్రమంలో పవర్ లిఫ్టింగ్ కోచ్ ఆనంద్, ప్రవీణ్, మిశ్రా, కరాటే అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ నింజా, సభ్యులు బాబుగౌడ్, బాలచందర్‌గౌడ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభంపై షార్ట్ సర్క్యూట్

- ఆందోళనలో స్థానికులు

అల్లాపూర్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ రామారావు నగర్‌లోని ఓ వీధిలో విద్యుత్ స్తంభంపై షార్ట్ సర్క్యూట్ జరిగింది. దీంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల వర్షాలు పడడంతో తులసీనగర్ కాలనీలోని ఏ-బ్లాక్ రోడ్ నెం.3 వద్ద ఓ స్తంభం మీద షార్ట్ సర్క్యూట్ కారణంగా స్పార్క్ వస్తోందని స్థానికులు చెబుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.



షార్ట్ సర్క్యూట్ జరిగిన కరెంటు స్తంభం



తిరంగా ర్యాలీలో పాల్గొన్న బీజేపీ నాయకులు

ఉగ్రవాదుల అంతమే ఆపరేషన్ సిందూర్ లక్ష్యం

- బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు

హైదర్‌నగర్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): ఉగ్రవాదులను అంతం చేయడమే ఆపరేషన్ సిందూర్ లక్ష్యమని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడంపై ఆల్విన్‌కాలనీ డివిజన్ సాయినగర్‌లో వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకిస్థాన్ ఎన్ని కుట్రలు చేసినా భారత్‌కు ఎదుర్కొనే శక్తి ఉందని అన్నారు. పాక్ ద్వంద్వ నీతిని అవలంబిస్తోందని, ఎవరెన్ని కుట్రలు పన్నినా భారతీయులందరూ ఒక్కటేనని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని మోదీ నేతృత్వంలో ప్రజలందరూ సురక్షితంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సురభి రవీందర్‌రావు, డా.కొరడాల నరేశ్, రామరాజు, దుర్గాప్రసమాద్, రమేశ్, వివిధ కాలనీల కమిటీ సభ్యులు, యువత పాల్గొన్నారు.

సౌత్ ఆఫ్రికాలో 90కే రన్‌కు ఎంపికైన నవ్య

గచ్చిబౌలి, జూన్ 1(ఆంధ్రజ్యోతి): బొటానికల్ గార్డెన్ వాకర్ వడ్డే నవ్య సౌత్ ఆఫ్రికా కామ్రేడ్ 90కే రన్‌కు ఎంపిక కావడం పట్ల తోటి వాకర్లు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం గార్డెన్‌లో నవ్యను సత్కరించారు. సౌత్ ఆఫ్రికాలో ఈ నెల 8న జరగనున్న కామ్రేడ్ 90కే రన్‌కు ఎంపిక కావడం గర్వకారణమని పలువురు పేర్కొన్నారు. రాష్ట్రం నుంచి నవ్య ఎంపిక కావడం హర్షనీయమని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బాలక్రిష్ణారావు, భరత్‌కుమార్ రెడ్డి అన్నారు.

రోడ్లు ఇలా.. ప్రయాణమెలా..!



బాలానగర్ నుంచి ఐడీపీఎల్ వెళ్లే రహదారిలో మ్యాన్‌హోల్



పాపరాయుడు నగర్ నుంచి వైష్ణవినగర్‌కు వెళ్లే రహదారి దుస్థితి

హైదర్‌నగర్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్ డివిజన్‌లో గుంతల రోడ్లతో వాహనదారులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. అసలే వర్షాకాలం కావడంతో వర్షాలకు రోడ్లు మరింత దెబ్బతినే అవకాశం ఉందని వాహనదారులు, స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా ఈ రహదారుల్లో రాత్రి సమయంలో గుంతలు కనిపించక ద్విచక్రవాహన దారులు అదుపుతప్పి గాయాలపాలవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేయాలని పలువురు కోరుతున్నారు.



కూకట్‌పల్లి పటేల్‌నగర్ నల్లచెరువు రోడ్డులో నిలిచిన నీరు

విద్యుత్ అధికారుల కొత్త నంబర్లు

హైదర్‌నగర్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి డివిజన్‌లోని విద్యుత్ అధికారుల ఫోన్ నంబర్లు మారాయని డీఈ ఓ పకటనలో తెలిపారు.

కేపీహెచ్‌బీ ఫ్యూజ్ ఆఫ్ కాల్	87124 69623
బాలాజీనగర్ ఫ్యూజ్ ఆఫ్‌కాల	87124 69625
కేపీహెచ్‌బీ ఏఈ	87124 69615
బాలాజీనగర్ ఏఈ	87124 69615
కేపీహెచ్‌బీ ఏడీఈ	87214 69612
కొండాపూర్ డీ	87124 69611

కూకట్‌పల్లి డివిజన్

కూకట్‌పల్లి ఫ్యూజ్‌ఆఫ్ కాల్	87124 72717
భాగ్యనగర్ ఫ్యూజ్‌ఆఫ్‌కాల్	87124 72715
ఆల్విన్‌కాలనీ ఫ్యూజ్‌ఆఫ్‌కాల్	87124 72713
కూకట్‌పల్లి ఏఈ	87124 72700
భాగ్యనగర్ ఏఈ	87124 72698
ఆల్విన్‌కాలనీ ఏఈ	87124 72696
కూకట్‌పల్లి ఏడీఈ	87124 72694
కూకట్‌పల్లి డీఈ	87124 72652

గచ్చిబౌలి డివిజన్

వసంతనగర్ ఫ్యూజ్ ఆఫ్‌కాల్	87124 69656
వసంతనగర్ ఏఈ	87124 69635
చందానగర్ ఏడీఈ	87124 69629
గచ్చిబౌలి డీఈ	87124 69627



అంకిత్‌ను సన్మానిస్తున్న తులసినగర్ సంక్షేమ సంఘం సభ్యులు

తులసినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా అంకిత్

అల్లాపూర్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): తులసినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా అంకిత్‌సింగ్ ఠాకూర్ గెలిచారు. తులసినగర్ సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం జరిగాయి. అంకిత్‌కు 228 ఓట్లు పోలవ్వగా, సూర్యచంద్రంకు 205 ఓట్లు పోలయ్యాయి. అధ్యక్షుడిగా అంకిత్‌సింగ్ గెలుపొందినట్టు ఎన్నికల నిర్వాహకులు ప్రసాదరావు, సురేందర్ ప్రకటించారు. ఈ మేరకు ధ్రువపత్రం అందజేశారు. అనంతరం నూతన అధ్యక్షుడు అంకిత్ మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. అందరి సహకారంతో తులసినగర్ సంక్షేమ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గెలిపించిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నేడు తెలంగాణ అవతరణ దినోత్సవం

చందానగర్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని చందానగర్ సర్కిల్‌లో సోమవారం నిర్వహించనున్నారు. సర్కిల్ కార్యాలయం ఎదుట జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు హాజరుకావాలని కోరారు.

అమరుల త్యాగఫలమే తెలంగాణ

మియాపూర్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): ఎంతోమంది అమరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్రమని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. నేడు తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే గాంధీ శుభాకాంక్షలు తెలిపారు.

సమస్యలు పరిష్కరించండి

మియాపూర్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): మియాపూర్ డివిజన్‌లోని మందాడి మాగ్నస్ అపార్ట్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గాంధీని కలిశారు. ఈ సందర్భంగా తమ సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. స్పందించిన ఎమ్మెల్యే ఎలాంటి సమస్యలు ఉన్నా కార్పొరేటర్ లేదా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో అసోసియేషన్ అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, కమిటీ సభ్యులు సుధాకర్‌రెడ్డి, వెంకట్, నాగరాజు, దిలీప్‌కుమార్ తదితరులు ఉన్నారు.



కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న సొసైటీ సభ్యులు

విద్యుత్‌నగర్‌లో సమస్యలు పరిష్కరించాలి

భెల్‌కాలనీ, జూన్ 1(ఆంధ్రజ్యోతి): భారతీనగర్ డివిజన్ విద్యుత్‌నగర్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాలనీ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు సొసైటీ అధ్యక్షుడు అజీం డైరెక్టర్లతో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. కాలనీలో వర్షపు నీటి ప్రవాహం కోసం కాలువల నిర్మాణాలు చేపట్టాలని, లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురవ్వకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కాలనీలో దోమల బెడద తీవ్రంగా ఉందని, దోమల మందు పిచికారీ చేయించాలన్నారు. కాలనీలో ప్రధానంగా భూగర్భ డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని, నూతన పైప్ లైన్ నిర్మాణాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి మాట్లాడుతూ.. సమస్యలను పరిష్కరించేందుకు ప్రతిపాదనలు సిద్ధ చేసి, నిధులు మంజూరయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు.

రేషన్ బియ్యం పంపిణీకి సర్వర్ సమస్య

చందానగర్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): రేషన్ షాపుల్లో మూడు నెలల బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేసేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి సర్వర్ అడ్డంకిగా మారింది. జూన్ 1 నుంచి పేదలకు బియ్యం అందించాలని రేషన్ డీలర్లు సైతం చర్యలు తీసుకున్నారు. దీంతో ఆదివారం పలువురు రేషన్ దుకాణాలకు తరలివెళ్లారు. సర్వర్ పనిచేయకపోవడంతో వారు వెనుదిరిగి వెళ్లారు.



పెద్దమ్మతల్లి ఆలయంలో పూజలు చేసిన ఆర్‌టీఐ కమిషనర్ శ్రీనివాస్

పెద్దమ్మతల్లికి ఆర్టీఐ కమిషనర్ పూజలు

భెల్‌కాలనీ, జూన్ 1(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్(ఆర్టీఐ) పంద్రంగి వెంకటశ్రీనివాస్ బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని పెద్దమ్మతల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు ఆయనకు ఘన స్వాగతం పలకగా.. శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి.జగదీశ్వర్‌గౌడ్ ఘనంగా సన్మానించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి పెద్దమ్మతల్లికి పట్టు వస్త్రాలు సమర్పించి పూజలు చేశారు. భారతీనగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గిరి, నాయకులు సునీల్, నూతక్కి ఫణి, రామకృష్ణ, శేషగిరిరావు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సుబ్రమణ్యేశ్వరస్వామి కల్యాణోత్సవం

భెల్‌కాలనీ, జూన్ 1(ఆంధ్రజ్యోతి): జేష్టశుద్ధ షష్ఠి పర్వదినం సందర్భంగా ఆదివారం సుబ్రమణ్యేశ్వర స్వామికి విశేష పూజలు జరిగాయి. బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని వెంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో ఉన్న శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రమణ్యేశ్వరస్వామి దేవాలయంలో ఆదివారం నిత్యపూజలతో పాటు విశేష అభిషేకాలు నిర్వహించారు. ఉదయం స్వామివారి మూలవిగ్రహానికి విశేష ఫలపంచామృతాభిషేకం, విశేష అర్చన, పుష్పార్చన జరిగాయి. సాయంత్రం సుగంధ పుష్పాలతో సుందరంగా అలంకరించిన మంపడంలో వల్లీదేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసి కల్యాణ మహోత్సవం నిర్వహించారు.

యోగేశ్వరస్వామి ఆలయంలో..

బీహెచ్‌ఈఎల్ ఎల్‌ఐజీకాలనీలోని యోగేశ్వరస్వామి ఆలయంలో గాయత్రీ విద్యాపీఠం ఆధ్వర్యంలో ఆదివారం విశేష ఉత్సవాన్ని నిర్వహించారు. యోగేశ్వరుడుకి నిత్యపూజలతో పాటు విశేష అభిషేకాలు జరిగాయి. విఘ్నేశ్వర పూజ, మహ్యాన్యాస ఏకాదశ రుద్రాభిషేకం, లక్ష మల్లెల పూజ జరగగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. సాయంత్రం రుద్రాభిషేకం, మత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు.

ఫ్లైఓవర్ పైనుంచి దూకి వ్యక్తి ఆత్మహత్య

రాయదుర్గం, జూన్ 1(ఆంధ్రజ్యోతి): ఫ్లైఓవర్ పైనుంచి దూకి పెయింటింగ్ కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని శ్రీకాకుళం జిల్లాకు చెందిన చిన్నికృష్ణ(35) బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి గచ్చిబౌలిలో కుటుంబంతో కలిసి నివసిస్తున్నాడు. ఆదివారం మధ్యాహ్నం 3.45గంటల సమయంలో బొటానికల్ గార్డెన్ ఫ్లైఓవర్ పైనుంచి దూకడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గుర్తించి ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కుటుంబ కలహాలతోనే చిన్నికృష్ణ ఆత్మహత్య చేసుకున్నాడని, ఫ్లైఓవర్ పైనుంచి దూకే సమయంలో అతడి భార్య పక్కనే ఉన్నట్లు సమాచారం.

బుల్లెట్ ప్రూఫ్ వాహనం..
1+4 భద్రతా సిబ్బందిని వినియోగించుకోండి

- రాజాసింగ్‌కు లేఖ రాసిన మంగళ్‌హాట్ పోలీసులు

హైదరాబాద్ సిటీ, జూన్ 1(ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని బుల్లెట్‌ప్రూఫ్ వాహనాన్ని వినియోగించాలని, ప్రభుత్వం కల్పించిన 1+4 భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు సిటీ పోలీసులు మరోమారు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళ్‌హాట్ పోలీసులు ఆదివారం లేఖ రాశారు. మే 31న శనివారం సాయంత్రం 5 నుంచి రాత్రి 7 గంటల వరకు మత విద్వేషాలు రెచ్చగొట్టే అవకాశాలు ఉన్న ప్రాంతాలైన తలాబ్‌కట్ట, భవానీనగర్, ఇంజన్‌బౌలి, బాబానగర్, బహదూర్‌పురా, సంతోష్‌నగర్, యాకత్‌పురా, గోల్కొండ, జిర్రా ప్రాంతాల్లో రాజాసింగ్ ఎలాంటి భద్రతా చర్యలు తీసుకోకుండా పర్యటించారు. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసులు ఇప్పటికే ఆయనకు వస్తున్న బెదిరింపులను, శత్రువులతో ఉన్న ప్రాణహానిని దృష్టిలో పెట్టుకొని రక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా మరోసారి విజ్ఞప్తి చేస్తూ లేఖ రాశారు.

నాడు ఆకట్టుకున్నవే
నేడు అధ్వానంగా

- పచ్చదనం కరువైన రాక్ గార్డెన్ పార్కు
- పట్టించుకోని అధికారులు
- పూర్వస్థితికి తీసుకురావాలని కోరుతున్న స్థానికులు



మూతపడ్డ వాటర్‌ఫాల్



పచ్చదనం కనుమరుగై పిచ్చిమొక్కలతో ఉన్న పార్కు



శిథిలావస్థకు చేరుకున్న కళాకృతులు

భెల్‌కాలనీ, జూన్ 1(ఆంధ్రజ్యోతి): పచ్చని చెట్లు, పుష్కలంగా నీరు అందుబాటులో ఉన్నప్పటికీ పర్యవేక్షణ లేకపోవడంతో బీహెచ్‌ఈఎల్ ముఖద్వారం వద్దగల రాక్ గార్డెన్ కళావిహీనంగా మారింది. టౌన్‌షిప్‌లోకి ప్రవేశించే వారిని ఆకట్టుకుంటూ ఆహ్వానం పలికే రాక్‌గార్డెన్ పార్కు నిర్వహణ లేక మూతపడిం ది.బీహెచ్‌ఈఎల్ యాజమాన్యం కార్మికుల సౌకర్యార్థం కాలనీలో ఏర్పాటు చేసిన మైదానాలు, పార్కులు ఒక్కొక్కటీ మూతపడుతున్నాయి. సిబ్బంది, నిధుల కొరతంటూ యాజమాన్యం పచ్చని ప్రాంగణాన్ని శిథిలావస్థకు చేరుస్తుండటంతో ఒకప్పుడు కార్మికులు, చిన్నారులతో కళకళలాడే పార్కులు మూతపడ్డాయి. ఇప్పటికే కమ్యూనిటీ సెంటర్ ఎదుట గల సుందరవనం పార్కు, దేవాలయాల ప్రాంగణంలో గల సుందరవనం పార్కులను మూసివేయడంతో పచ్చని చెట్లు నేలకొరిగాయి.

శిథిలావస్థకు కళాఖండాలు..

రాక్ గార్డెన్ పార్కును మూసివేయడంతో లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన వాటర్ ఫాల్స్, భారీ కళాఖండాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఆయా ప్రాంతాల్లో భూగర్భ జలాలు పుష్కలంగా ఉన్నప్పటికీ నిర్వహణ లేకపోవడంతో చెట్లు, మొక్కలు ఎండిపోయి అధ్వాన స్థితికి చేరాయి. కార్మిక సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని ప్రకటించిన కార్మిక సంఘాలు సైతం టౌన్‌షిప్ అభివృద్ధిపై యాజమాన్యంతో చర్చించకపోవడంతో భారీ పార్కులకు పేరొందిన బీహెచ్‌ఈఎల్‌లో నేడు పార్కులు కనుమరుగవుతున్నాయి. యాజమాన్యం ఇప్పటికైనా పార్కులను అభివృద్ధి చేయాలని కార్మికులు, కాలనీవాసులు కోరుతున్నారు.

అవయవదాతలకు ఎమ్మెల్యే అభినందన



అవయవదాతలకు ప్రశంసాపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): హఫీజ్‌పేట్ డివిజన్ మదీనగూడలోని మైహోంజ్యూవెల్‌లో అఖిల భారత అవయవదాతల సంఘం, తెలంగాణ అవయవదాతల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో 30 మంది అవయవదాతలకు అభినందన సభ ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై అవయవదానం చేసిన వారిని సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మరణం అనంతరం తమ అవయవాలు మరికొందరికి ప్రాణం పోస్తాయని, అవయవాలను దానం చేయడం ఎంతో గొప్ప సేవా కార్యక్రమం అన్నారు. అవయవదాతలకు డోనార్ కార్డులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, గూడూరు సీతా మహాలక్ష్మి, కాట్రగడ్డ భారతి,గురు ప్రకాష్, అసోసియేషన్ అధ్యక్షుడు ప్రశాంత్, ఉపాధ్యక్షులు చాపరాల ఇందిర, రజినీ తదితరులు పాల్గొన్నారు.



చిన్నారులకు టీకా వేస్తున్న వైద్య సిబ్బంది

చిన్నారులకు వ్యాధి నివారణ టీకాలు

గచ్చిబౌలి, జూన్ 1(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి పీహెచ్‌సీ (ప్రాథమిక ఆరోగ్య కేంద్రం) పరిధిలో చిన్నారులకు టీకా వేసినట్లు కేంద్రం సిబ్బంది తెలిపారు. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆశా కార్యకర్తలు, నర్సులు సిబ్బంది గుడిసె ప్రాంతాల్లో పర్యటించి 3 నుంచి 5 సంవత్సరాల లోపు పిల్లలకు సమగ్ర వ్యాధి నివారణ టీకా వేసినట్లు చెప్పారు. వర్షాకాలంలో చిన్నపిల్లలు వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు ఈ టీకా ఉపయోగపడుతుందని వారు వెల్లడించారు. కార్యక్రమంలో డాక్టర్ గీత పాల్గొన్నారు.

శేరిలింగంపల్లిలో బీజేపీని బలోపేతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న రాఘవేందర్‌రావు

మియాపూర్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): హఫీజ్‌పేట్ డివిజన్ బీజేపీ కార్యవర్గ సమావేశం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి అసెంబ్లీ కన్వీనర్ రాఘవేందర్ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ అవతరించిందని, ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఆయన పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి వస్తుందని, ముఖ్యంగా శేరిలింగంపల్లిలో బీజేపీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా డివిజన్ నూతన కార్యవర్గాన్ని నియమించారు. ఉపాధ్యక్షులుగా ఎం.వెంకటేశ్వర్లు, టి.శివాజి, టి.ప్రసాద్, శివముదిరాజ్,ప్రధాన కార్యదర్శులుగా ఎన్.జగదీశ్వర్‌గౌడ్, వి.రాజుముదిరాజ్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో-ఆర్డినేటర్ మణిభూషణ్, జిల్లా అధికార ప్రతినిధి అజిత్‌సేనాపతి, మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు వినయ తదితరులు పాల్గొన్నారు.



అధికారులు సీజ్ చేసిన భవనం

వివాదాస్పద స్థలంలో నిర్మించిన భవనం సీజ్

గచ్చిబౌలి, జూన్ 1(ఆంధ్రజ్యోతి): కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాజరాజేశ్వరి కాలనీలో వివాదాస్పదంగా స్థలంలో నిర్మించిన భవనాన్ని కోర్టు ఆదేశాలతో జీహెచ్‌ఎంసీ అధికారులు సీజ్ చేశారు. చాలాకాలంగా వివాదాస్పదంగా ఉన్న స్థలంలో భవనం నిర్మించారని, కొందరు కోర్టుకు వెళ్లడంతో సీజ్ చేయాలని ఆదేశాలు వచ్చినట్లు శేరిలింగంపల్లి టౌన్ ప్లానింగ్ అధికారులు తెలిపారు.

నేడు రైతులకు విత్తనాల పంపిణీ

రాజేంద్రనగర్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): ఈ నెల 2వ తేదీన మధ్యాహ్నం 2:30 గంటలకు రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేయనున్నట్టు ఆదివారం అధికారులు ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ శాఖ కమిషనర్, డైరెక్టర్ డాక్టర్ బి.గోపీ, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య హాజరై రైతులకు విత్తనాలు అందజేస్తారని పేర్కొన్నారు.

విత్తన వారోత్సవాల్లో భాగంగా..

ముందుగా ప్రకటించిన మాదిరిగా, విత్తన వారోత్సవాల్లో భాగంగా జూన్ 3వ తేదీ నుంచి వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని వివిధ కేంద్రాల నుంచి రైతులకు వివిధ పంటల విత్తనాలను అందజేస్తామన్నారు. వరి, కంది, మొక్కజొన్న, పెసర, మినుము, ఆముదం, చిరుధాన్యాల పంటలకు సంబంధించిన సుమారు 8,500 క్వింటాళ్ల సిద్ధంగా ఉన్నాయన్నారు. విత్తన వారోత్సవాల్లో భాగంగా సంబంధిత కేంద్రాల నుంచి జూన్ 3 నుంచి కొనుగోలు చేయవచ్చన్నారు.

విత్తన విక్రయ, పంపిణీ కేంద్రాలు ఇవే..

- రాజేంద్రనగర్ వ్యవసాయ పరిశోధన స్థానంలో వరి, మొక్కజొన్న విత్తనాలు అందుబాటులో ఉంటాయని, వాటి కోసం 9440225385 నెంబర్‌లో సంప్రదించవచ్చన్నారు.
- రాజేంద్రనగర్‌లోని విత్తన పరిశోధన సాంకేతిక కేంద్రంలో వరి విత్తనం అందుబాటులో ఉంటోందని, 8639975840 నెంబర్‌లో సంప్రదించి విత్తనాలు తీసుకోవచ్చన్నారు.



నవ్యను సన్మానిస్తున్న వాకర్స్

సౌత్ ఆఫ్రికాలో 90కే రన్‌కు ఎంపికైన నవ్య

గచ్చిబౌలి, జూన్ 1(ఆంధ్రజ్యోతి): బొటానికల్ గార్డెన్ వాకర్ వడ్డే నవ్య సౌత్ ఆఫ్రికా కామ్రైడ్ 90కే రన్‌కు ఎంపిక కావడం పట్ల తోటి వాకర్లు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం గార్డెన్‌లో నవ్యను సత్కరించారు. సౌత్ ఆఫ్రికాలో ఈ నెల 8న జరగనున్న కామ్రైడ్ 90కే రన్‌కు ఎంపిక కావడం గర్వకారణమని పలువురు పేర్కొన్నారు. రాష్ట్రం నుంచి నవ్య ఎంపిక కావడం హర్షనీయమని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బాలక్రిష్ణారావు, భరత్‌కుమార్ రెడ్డి అన్నారు.

ఉగ్రవాదుల అంతమే ఆపరేషన్ సిందూర్ లక్ష్యం

- బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు



ర్యాలీలో పాల్గొన్న బీజేపీ నాయకులు

హైదర్‌నగర్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): ఉగ్రవాదులను అంతం చేయడమే ఆపరేషన్ సిందూర్ లక్ష్యమని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడంపై ఆల్విన్ కాలనీ డివిజన్ సాయినగర్‌లో వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాకిస్థాన్ ఎన్ని కుట్రలు చేసినా భారత్‌కు ఎదుర్కొనే శక్తి ఉందన్నారు. పాక్ ద్వంద్వ నీతిని అవలంభిస్తోందని, ఎవరెన్ని కుట్రలు పన్నినా భారతీయులందరూ ఒక్కటేనని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశ ప్రజలందరూ సురక్షితంగా ఉన్నారని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సురభి రవీందర్ రావు, డా.కొరదాల నరేశ్, రామరాజు, దుర్గాప్రసాద్, రమేశ్, వివిధ కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు, యువత పాల్గొన్నారు.



మారథాన్‌లో పాల్గొన్న చిన్నారులు, వారి తల్లిదండ్రులు

ఉత్సాహంగా లిటిల్ స్టెప్స్ బిగ్ డ్రీమ్స్ మారథాన్

రాయదుర్గం, జూన్ 1(ఆంధ్రజ్యోతి): రాయదుర్గం నాలెడ్జ్ సిటీ వద్ద ఆదివారం అహంప్రాన ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5-12 ఏళ్ల వయసున్న చిన్నారుల కోసం లిటిల్ స్టెప్స్ బిగ్ డ్రీమ్స్ మారథాన్ నిర్వహించారు. ఈ మారథాన్‌లో 900 మందికి పైగా చిన్నారులు, వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతి రిజిస్ట్రేషన్‌కు ఒక స్కూల్ బ్యాగును ఆర్థికంగా వెనుకబడిన పిల్లలకు అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. విద్య ప్రాముఖ్యతను సమాజానికి తెలియజేసేందుకే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు వెల్లడించారు.



భ్రమరాంభ మల్లికార్జున స్వామివార్లను దర్శించుకున్న నాయకులు

వైభవంగా మల్లికార్జునస్వామి కల్యాణం

గచ్చిబౌలి, జూన్ 1(ఆంధ్రజ్యోతి): నల్లగండ్లలో భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. స్థానిక కాలనీల వాసులు, నల్లగండ్ల గ్రామస్తులు పెద్ద ఎత్తునపాల్గొని స్వామి వార్ల కల్యాణ మహోత్సవాన్ని తిలకించారు. ఆదివారం ఉదయం 5 గంటల నుంచే స్వామివార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు మొదలై సాయంత్రం వరకు కొనసాగాయి. శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ భక్తులకు అన్నదానం చేశారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, గాంధీ, కాంగ్రెస్ నాయకుడు జగ్గారెడ్డి, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

నేటి నుంచి కొంపల్లి మున్సిపాలిటీలో 'ఒక మార్పు - అభివృద్ధికి మలుపు'

పేట్‌బషీరాబాద్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో మౌలిక సదుపాయాలు మెరుగు పర్చేందుకు సోమవారం నుంచి సెప్టెంబర్ 10వ తేదీ వరకు 'ఒక మార్పు - అభివృద్ధికి మలుపు' నినాదంతో పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కమిషనర్ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. మున్సిపాలిటీలో పారిశుధ్యం, మౌలిక సదుపాయాల కల్పన, మున్సిపాలిటీ ఆర్థికాభివృద్ధి, వనమహోత్సవంతో పాటు మెప్మా ఆధ్వర్యంలో చేపట్టనున్న కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు వంద రోజుల కార్యాచరణను అమలు పర్చేందుకు అందరం కృషి చేయాలని కమిషనర్ ఓ ప్రకటనలో కోరారు. సోమవారం మున్సిపాలిటీలోని కమ్యూనిటీహాల్లో ఉదయం 11 గంటలకు నిర్వహించే కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, ఆర్‌డబ్ల్యూఎస్, ఎస్‌హెచ్‌జీఎస్, ఎన్‌జీఓస్, వలంటీర్లు హాజరు కావాలని కోరారు.

జీడిమెట్ల ఫైర్‌స్టేషన్ అధికారి శేఖర్‌రెడ్డికి ఉత్తమ సేవా పతకం

● ఎంపిక చేసిన రాష్ట్ర ప్రభుత్వం



జీడిమెట్ల, జూన్1 (ఆంధ్రజ్యోతి): అగ్నిప్రమాదాలను అరికట్టడంలో విశేష కృషి చేసినందుకు జీడిమెట్ల ఫైర్‌స్టేషన్ అధికారి వి.శేఖర్‌రెడ్డి రాష్ట్ర ఉత్తమ అధికారిగా ఎంపికయ్యారు. శేఖర్‌రెడ్డిని ఉత్తమ సేవా పతకానికి ఎంపిక చేస్తూ రాష్ట్ర స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవిగుప్తా జీఓ విడుదల చేశారు. ఈ సందర్భంగా శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జీడిమెట్ల ఫైర్‌స్టేషన్ పరిధిలో ఎలాంటి ప్రమాదాలు జరిగిన తక్షణమే స్పందిస్తూ ప్రజలకు, పరిశ్రమలకు రక్షణ కల్పిస్తున్నామని, ఉత్తమ సేవా పతకానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో మరింత కష్టపడి సేవలందిస్తామన్నారు.



సన్మానం

జీడిమెట్ల పారిశ్రామికవాడలోని సాయినార్ లేబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో వేతన ఒప్పందం చేసిన ఐఎన్‌టీయూసీ కార్మిక నాయకుడు చింతల నాగరాజును సన్మానిస్తున్న కార్మికులు. - (జీడిమెట్ల, ఆంధ్రజ్యోతి)



షటిల్ కోర్టును ప్రారంభిస్తున్న కొలన్ హన్మంత్‌రెడ్డి

క్రీడలతో మానసిక ప్రశాంతత

నిజాంపేట్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): క్రీడల వల్ల శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత లభిస్తుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన షటిల్ కోర్టును ఆదివారం స్థానికులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఉరుకుల, పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని, రోజుకు ఒక గంట సమయాన్ని షటిల్ వంటివి ఆడేందుకు కేటాయించాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు రైతులకు విత్తనాల పంపిణీ



రాజేంద్రనగర్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో ఈనెల 2వ తేదీన మధ్యాహ్నం 2:30 గంటలకు రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేస్తామని అధికారులు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ వ్యవసాయ శాఖ కమిషనర్, డైరెక్టర్ డాక్టర్ బి.గోపి, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ఈ కార్యక్రమానికి హాజరై రైతులకు విత్తనాలు అందజేస్తారని పేర్కొన్నారు.

విత్తన వారోత్సవాల్లో భాగంగా..


ముందుగా ప్రకటించిన మాదిరిగా, విత్తన వారోత్సవాల్లో భాగంగా జూన్ 3వ తేదీ నుంచి వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని వివిధ కేంద్రాల నుంచి రైతులకు వివిధ పంటల విత్తనాలను అందజేస్తామన్నారు. వరి, కంది, మొక్కజొన్న, పెసర, మినుము, ఆముదం, చిరుధాన్యాల పంటలకు సంబంధించిన సుమారు 8,500 క్వింటాళ్లు సిద్ధంగా ఉన్నాయన్నారు. విత్తన వారోత్సవాల్లో భాగంగా సంబంధిత కేంద్రాల నుంచి జూన్ 3వ తేదీ నుంచి కొనుగోలు చేయవచ్చన్నారు.

విత్తన విక్రయ, పంపిణీ కేంద్రాలు ఇవే..

- రాజేంద్రనగర్ వ్యవసాయ పరిశోధన స్థానంలో వరి, మొక్కజొన్న విత్తనాలు అందుబాటులో ఉంటాయని, వాటి కోసం 9440225385 నెంబర్‌లో సంప్రదించవచ్చన్నారు.
- రాజేంద్రనగర్‌లోని విత్తన పరిశోధన సాంకేతిక కేంద్రంలో వరి విత్తనం అందుబాటులో ఉంటోందని, 8639975840 నెంబర్‌లో సంప్రదించి విత్తనాలు తీసుకోవచ్చన్నారు.
- పాలెం ప్రాంతీయ పరిశోధనా కేంద్రం, కృషి విజ్ఞాన కేంద్రంలో వరి, జొన్న, కంది, ఆముదం విత్తనాలు అందుబాటులో ఉంటాయన్నారు. వాటి కోసం 9705069580 నెంబర్‌లో సంప్రదించవచ్చన్నారు.

బాలింత మృతికి కలెక్టర్ బాధ్యత వహించాలి

● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



హైదర్‌నగర్, అల్లాపూర్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో బాలింత మృతికి కలెక్టర్ బాధ్యత వహించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కేపీహెచ్‌బీ ఫోర్త్‌ఫేజ్‌కు చెందిన అరుణ బాలానగర్ పీహెచ్‌సీలో శనివారం బాబుకు జన్మనిచ్చింది. కాసేపటికే బాలింత, అప్పుడే పుట్టిన బాబు మృతి చెందారు. ఈ సంఘటనపై స్థానిక ఎమ్మెల్యే ఆదివారం స్పందించారు. అధికారులు, వైద్యుల తీరుపై ఆగ్ర హం వ్యక్తం చేశారు. బాలానగర్ పీహెచ్‌సీలో వైద్యులు, సిబ్బంది కొరత ఉందని, ఆ సమస్యను పరిష్కరించాలని పలుమార్లు కలెక్టర్‌కు చెప్పానని, అయినా నేటికీ కలెక్టర్ స్పందించలేదన్నారు. కలెక్టర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ సంఘటన జరిగిందన్నారు. తల్లి, బిడ్డ చావుకు కారణమైన వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి రూ.25లక్షల నష్ట పరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో పీహెచ్‌సీ ఎదుట ధర్నా చేస్తామని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఇప్పటికైనా పీహెచ్‌సీలపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు.

ఆకతాయిలకు అడ్డాగా చింతల చెరువు



దేవేందర్‌నగర్‌లోని చింతల చెరువు

- ఆదివారం వచ్చిందంటే అక్కడే తిష్ట
- గంజాయి, మద్యం తాగుతూ కట్టపై వెళ్లేవారితో గొడవలు
- అటుగా వెళ్లేందుకు జంకుతున్న స్థానికులు

గాజులరామారం, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం డివిజన్‌లోని దేవేందర్‌నగర్, బతుకమ్మ బండలో ఉన్న చింతల చెరువు ఆకతాయిలకు అడ్డాగా మారింది. చుట్టూ గుట్టలు.. మధ్యలో స్వచ్ఛమైన నీటితో నిండిన ఈ చెరువు వద్ద కొద్దిసేపు సేద తీరితే మనస్సుకు ప్రశాంతత కలుగుతుందని స్థానికులు భావిస్తారు. దీంతో జగద్గిరిగుట్ట, సూరారం, షాపూర్‌నగర్, కైసర్‌నగర్, లాల్‌సాబ్‌గూడ, గాజులరామారం గ్రామం తదితర ప్రాంతాల నుంచి వచ్చి చింతల చెరువుతో పాటు పక్కనే ఉన్న ఆక్సిజన్ పార్కులో కొద్దిసేపు సేద తీరి వెళ్తుంటారు.

కట్టపై కూర్చొని..

సెలవు దినాల్లో కొంత మంది ఆకతాయిలు చెరువు కట్టపై తిష్ట వేసి, ఆ మార్గంలో రాకపోకలు సాగించే వారితో పాటు స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ముఖ్యంగా ఆదివారం వచ్చిందంటే చాలు గంజాయి బ్యాచ్‌లు చెరువుకట్టపై తిష్ట వేస్తున్నాయి. గంజాయితో పాటు మద్యం తాగుతూ కట్టపై వెళ్లే వారితో గొడవకు దిగుతున్నారు. కొందరు రాత్రి సమయంలో దూర ప్రాంతాల నుంచి ద్విచక్ర వాహనాలపై చెరువు దగ్గరకు వచ్చి మందు తాగి అక్కడే ఖాళీ బాటిళ్లను పడేసి, తిను బండారాలను కూడా కట్టపై చెల్లా చెదురుగా పడేసి వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో దీంతో చింతల చెరువు వద్దకు వెళ్లేందుకు జనం భయభ్రాంతులకు గురవుతున్నారు.

హత్యతో భయాందోళన

గత నెల 30వ తేదీ రాత్రి జగద్గిరిగుట్టకు చెందిన ఇద్దరు వ్యక్తులు బోరబండకు చెందిన ఒక వ్యక్తితో కలిసి చింతల చెరువు కట్టపై మద్యం తాగి, అనంతరం గొడవ పడి అతడిని హత్య చేసిన విషయం తెలిసిందే. దీంతో వేందర్‌నగర్‌లోని పలు బస్తీల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. చెరువుని అనుకొని గుట్టలు ఉండడం, ఆ గుట్టలకు పెద్ద పెద్ద చెరువులు, బండలు ఉండడం వల్ల వాటి చాటున మద్యం తాగేవారు ఎక్కువయ్యారు. ఇక్కడ ఎందుకు తాగుతున్నారని ఎవరైనా ప్రశ్నిస్తే వారు ఎదురు తిరిగి దాడికి యత్నిస్తున్నారని స్థానికులు చెప్తున్నారు.

చెరువు చుట్టూ నిఘా పెట్టాలి



చెరువు వద్దకు ఎక్కడెక్కడి నుంచో గుర్తు తెలియని వ్యక్తులు వస్తున్నారుర. చెరువు కట్టపై గుంపులుగా కూర్చొని అటుగా రాకపోకలు సాగించే వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అధికారులు దృష్టి పెట్టి చెరువు కట్టపై నిఘా ఏర్పాటు చేయాలి.

\- చెట్ల వెంకటేష్, బతుకమ్మబండ

పగటిపూటా పెట్రోలింగ్ అవసరం

కేవలం రాత్రి సమయంలోనే కాకుండా ఉదయం వేళల్లో కూడా పోలీసులు చింతల చెరువు చుట్టూ పెట్రోలింగ్ చేయాలని, అప్పుడు ఆకతాయిలు, మద్యం ప్రియులు, గంజాయి గ్యాంగ్‌ల ఆగడాలకు అడ్డుకట్ట పడుతుందని గాజులరామారం గ్రామస్తులు, బతుకమ్మ బండవాసులు అంటున్నారు.

ఫెన్సింగ్, విద్యుత్ వైర్లు చోరీ

ప్రభుత్వం లక్షల రూపాయలు ఖర్చు చేసి చెరువు చుట్టూ ఫెన్సింగ్‌తో పాటు విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసింది. అయితే, కొందరు దొంగలు విద్యుత్ స్తంబాలకు అమర్చిన తీగలను, ఫీజ్ బాక్సులను ఎత్తుకెళ్లారని, దీంతో రాత్రి వేళల్లో చీకటి మయంగా మారింది. ఇదే అదునుగా భావించిన ఆకతాయిలు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని, చెరువు వద్దకు వచ్చే వారు చెప్తున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి, చెరువు వద్ద ఒక కాపలాదారున్ని ఏర్పాటు చేయాలని దేవేందర్‌నగర్ వాసులు కోరుతున్నారు.

ధీశాలి రాజమాత అహల్యాదేవి: ఈటల



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్

నిజాంపేట్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): భారత దేశ చరిత్రలోనే ఒక శక్తి వంతమైన మహిళ రాణి అహల్యాబాయి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. రాజమాత అహల్యాదేవి జయంతి సందర్భంగా ఆదివారం బాలానగర్ చౌరస్తా నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి ఆధ్వర్యంలో శోభా యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, అకుంఠిత దీక్షాతత్పరత, కర్తవ్య నిర్వహణ, దూరదృష్టి సాటిలేనివని, తన 33 ఏళ్ల హోల్కర్ సామ్రాజ్య పాలనలో ఎన్నో ఒడుదుడుకులను ఎదుర్కొని, హిందుత్వం కోసం నిలబడ్డ ధీశాలి అహల్యాదేవి అని అన్నారు. భారత దేశంలో ఎందరో మహిళామూర్తులు దేశం కోసం, ధర్మం కోసం యుద్ధాలు చేశారని, సమక్క, సారక్కలు, రాణిలక్ష్మీబాయి, రాణిరుద్రమ్మదేవి, రాణి అహల్యా దేవి, మొన్న పాకిస్తాన్‌తో జరిగిన ఆపరేషన్ సిందూర్‌ను నారీమణులు ముందుండి నడిపించారని ఈటల అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి విఘ్నేశ్వర్, కొమ్ము మంగమ్మ, దోనె మల్లారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఎంబరి ఆంజనేయులు, మాధవరెడ్డి, సీతారామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'రోడ్డు, పార్కు నిర్మాణానికి నిధులు కేటాయించండి'

పేట్‌బషీరాబాద్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): రోడ్డు, పార్కు, కమ్యూనిటీహాల్ భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని జీడిమెట్ల డివిజన్‌లోని వైష్ణవి ఎన్‌క్లేవ్ సంక్షేమ సంఘం సభ్యులు ఎంపీ ఈటల రాజేందర్‌ను ఆదివారం ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ రహదారి పక్కనే ఉన్న రియల్స్ పెట్రోల్ బంక్ సమీపం నుంచి వివిధ కాలనీలు, గ్రేటర్ కమ్యూనిటీస్‌కు వెళ్లే రోడ్డు, కాలనీల్లోని ఇతర సమస్యలను ఆయనకు అసోసియేషన్ సభ్యులు వివరించారు. త్వరలోనే రోడ్డు సమస్యను పరిష్కరించేలా అధికారులపై ఒత్తిడి తీసుకొస్తామనని ఈటల రాజేందర్ కాలనీవాసులకు హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో కాలనీ అధ్యక్షుడు ఆర్. వెంకటేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎంపీఆర్ చంద్రశేఖర్, కోశాధికారి రాకేష్, ఆర్గనైజర్ శివకుమార్ పాండే, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న కార్మిక సంఘాల నేతలు

కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

షాపూర్‌నగర్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో షాపూర్‌నగర్ రైతు బజార్ నుంచి గాజులరామారం చౌరస్తా ఉషోదయ టవర్స్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ, ఏఐటీయూసీ, టీయూసీఐ, బీఆర్టీయూ కార్మిక సంఘాలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం చేకూర్చేందుకు గతంలో పోరాడి సాధించుకొన్న చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో కార్మికులకు నష్టం కలిగించేలా నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొస్తున్నదని మండిపడ్డారు. ఈ కొత్త చట్టాల వలన కనీస వేతనం, సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె హక్కు కోల్పోతామని, పని గంటలను 8 నుంచి 12 గంటలకు పెంచి కార్మికులను శ్రమదోపిడీకి గురిచేసే ప్రయత్నాలను ప్రభుత్వం చేస్తున్నదని ఆరోపించారు. కేంద్రప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని నాయకులు పిలుపు ఇచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు లక్ష్మణ్, దేవదానం, వి.ప్రవీణ్, రవి, ఉమామహేష్, హరినాథ్, నర్సింహారెడ్డి, కనకయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

కాలనీల్లో వీధికుక్కల బెడద

- రోడ్లపై తిష్టవేసి కరిచేందుకు యత్నం
- భయాందోళనకు గురవుతున్న జనం




రోడ్డుపై తిష్ట వేసిన వీధి కుక్కలు

షాపూర్‌నగర్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): వీధి కుక్కలు కాలనీల్లో రోడ్లపై తిష్టవేసి వచ్చే పోయేవారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. గాజులరామారం, సూరారం డివిజన్లలోని నెహ్రూనగర్, మార్కండేయనగర్, కళావతినగర్, న్యూషాపూర్‌నగర్, సంజయ్ గాంధీనగర్, హెచ్‌ఏఎల్‌కాలనీ, ఆదర్శనగర్ తదితర ప్రాంతాల్లో వీధికుక్కల బెడద ఎక్కువగా ఉంది. పగలు, రాత్రి అనే తేడా లేకుండా పాదచారులు, ద్విచక్ర వాహనదారులను వెంబడిస్తూ కరిచేందుకు ప్రయత్నిస్తుండటంతో ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించేందుకు జనం జంకుతున్నారు. సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదుచేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కుక్కల బెడద తొలగింపునకు జీహెచ్‌ఎంసీ అధికారులు సత్వరమే చర్యలు చేపట్టాలని, లైసెన్సు లేనివాటిని పట్టుకొని దూరప్రాంతాలకు తరలించాలని పలువురు కోరుతున్నారు.

హెచ్‌ఎంటీ భూముల అన్యాక్రాంతం

మట్టి పోసి ఆక్రమిస్తున్న కబ్జాదారులు



ఇరుకైన రోడ్డులో మట్టితో వస్తున్న టిప్పర్



హెచ్‌ఎంటీ స్థలంలో మట్టిని డంపింగ్ చేస్తున్న టిప్పర్

కుత్బుల్లాపూర్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామికవాడకు అనుకుని ఉన్న హిందుస్థాన్ మెషిన్ టూల్స్(హెచ్‌ఎంటీ) పరిశ్రమ భూములు అన్యాక్రాంతమవుతున్నాయి. వేలాది మంది కార్మికులకు ఉపాధినిచ్చిన ఈ పరిశ్రమకు వెయ్యి ఎకరాలకు పైగా భూమి ఉంది. కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని ఈ పరిశ్రమ ప్రస్తుతం మూతపడటంతో ఆ భూములపై కబ్జాదారుల కన్ను పడింది. ఇప్పటికే కాలనీలకు అనుకుని ఉన్న భూమిని స్వాహా చేశారని, మిగతా భూమిని కూడా కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని స్థానికులు అంటున్నారు. తాజాగా కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం సమీపంలోని ముద్దాపురం కాలనీని అనుకుని ఉన్న హెచ్‌ఎంటీ స్థలంలో టిప్పర్ల ద్వారా పాత ఇళ్లను కూల్చివేయగా వచ్చే వ్యర్థాలను తీసుకొచ్చి డంపింగ్ చేస్తున్నారు. చదును చేసి ఆక్రమణలకు పాల్పడుతున్నారని, ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వెంకటేశ్వరనగర్, ముద్దాపురం కాలనీలకు చెందిన చిన్న రోడ్లలో టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నారని, దీంతో అంతర్గత రహదారులు పాడైపోతున్నాయని, అదే విధంగా తమ పిల్లలు ప్రమాదాలకు గురయ్యే అవకాశముందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హెచ్‌ఎంటీ పరిశ్రమ ఎస్టేట్ ఆఫీసర్ అండదండలతోనే ఈతతంగం జరుగుతోందని, రెవెన్యూ అధికారులు కూడా పట్టించుకోకపోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



అపార్టుమెంట్ల వాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

● ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

పేట్‌బషీరాబాద్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. సూరారం డివిజన్‌లోని లక్ష్మీనగర్‌లో మురుగు నీరు, సీసీ రోడ్డు, కృష్ణానగర్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పూర్తి చేయించాలని ఆయా కాలనీల అసోసియేషన్ సభ్యులు ఆదివారం ఎమ్మెల్యేను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం జంట సర్కిళ్లలో మిగిలి పోయిన అభివృద్ధి పనులన్నింటిని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించామని అన్నారు. కార్యక్రమంలో లక్ష్మీనగర్, కృష్ణానగర్ కాలనీ వాసులు శేషు, మురళీకృష్ణ, ధర్మరాజు, గణేష్, శివగుప్త, జగదీష్‌సింగ్, అభిలాష్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం..

దుండిగల్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లోని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్‌పల్లిలోని ప్రణీత్ ఫ్లోరా అపార్ట్‌మెంట్‌లో ఆదివారం ఆయన అధికారులు, నాయకులతో కలిసి పర్యటించారు. తమ కాలనీ చుట్టూ అటవీ ప్రాంతం ఉండటంతో మురుగు నీరు బయటకు వెళ్లడం లేదని ప్రణీత్ ఫ్లోరా వాసులు ఎమ్మెల్యేకు చెప్పారు. అలాగే త్వరగా తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అపార్ట్‌మెంట్‌వాసుల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో రవికుమార్‌రెడ్డి, వెంకటరమేష్‌రెడ్డి, రవి తేజా, మహేందర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, జక్కుల కృష్ణాయాదవ్, నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, మన్నె రాజు పాల్గొన్నారు.

గొప్ప తత్వవేత్త మహాత్మా బసవేశ్వరుడు

జీడిమెట్ల,జూన్ 1 (ఆంధ్రజ్యోతి): సామాన్యుల హక్కుల కోసం శ్రమించిన గొప్ప తత్వవేత్త మహాత్మా బసవేశ్వరుడు అని బీఆర్‌ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. సుభాష్‌నగర్ డివిజన్ ఫాక్స్‌సాగర్ కట్టకింద నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మా బసవేశ్వర విగ్రహావిష్కరణ ఆదివారం జరిగింది. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మన్నేరాజు, సురేష్‌రెడ్డి, నాగరాజు, సోమేష్‌యాదవ్, శ్రీకాంత్, గుబ్బల లక్ష్మీనారాయణ శెట్టి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.



వైద్య శిబిరంలో పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరి తదితరులు

ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు

గాజులరామారం, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): ఉచిత వైద్య శిబిరాల వల్ల పేదలకు మేలు జరుగుతుందని కార్పొరేటర్ రావుల శేషగిరి అన్నారు. గాజులరామారం డివిజన్ రావినారాయణరెడ్డినగర్ ఈస్ట్ , సిద్ధి వినాయక కమ్యూనిటీ హాల్లో ఆదివారం లైఫ్ స్పేస్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు రెండు వందల మంది దేవేందర్‌నగర్ చుట్టు పక్కల ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకొని ఉచితంగా మందులు తీసుకెళ్లారు. కార్యక్రమంలో డాక్టర్లు నవాబ్, విజయ్‌కుమార్, లక్ష్మి, షషిత, నాయకులు మురళీకృష్ణ, భాస్కర్, హన్మంత్‌నాయక్, ప్రభాస్ కుమార్, మురళి, చిన్న మురళీ, సింహాద్రి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలి

నిజాంపేట్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): సర్వేంద్రియానం నయనం ప్రధానమని బాచుపల్లి సీఐ ఉపేందర్ అన్నారు. నిజాంపేట్ బండారి లే-అవుట్ రాజధాని స్కూల్‌లో లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికీ కళ్లు చాలా ముఖ్యమైనవని, అందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ రోజుల్లో మొబైల్ వాడకం పెరగడం వల్ల కంటి సమస్యలు అధికమయ్యాయని, మొబైల్ వాడకాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించుకోవాలన్నారు. కార్యక్రమంలో లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ భిక్షపతి యాదవ్, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు దాసి నాగరాజు, ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్య బృందం పాల్గొన్నారు.